www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా..
గురువారం
16-04-2026
RNI No : TGTEL/25/A1676
సంపుటి : 01 | సంచిక : 274 | పేజీలు : 12 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్


డా॥ కాచం సత్యనారాయణ
CMD

## డీలిమిటేషన్‌పై బీఆర్ఎస్ వైఖరి స్పష్టం

- మహిళా రిజర్వేషన్ బిల్లును నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టొద్దు
- మహిళా రిజర్వేషన్లకు బీఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి సంపూర్ణ మద్దతు ఇస్తోంది
- కేంద్రం పార్లమెంటులో ప్రవేశ పెడుతున్న బిల్లులో స్పష్టత లేదు
- కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఇలాంటి అస్పష్టమైన నిబంధనలు పెడుతున్నారు
- దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గిస్తే ఊరుకోబోం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


2

## మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' జరగొద్దు

- అక్రమాలకు పాల్పడే ట్రేడర్ల లైసెన్సులు రద్దు చేయడానికి వెనుకాడవద్దు
- అధికారులు సహకరిస్తే వారిపై కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటాం
- మార్కెట్ యార్డులకు వచ్చే రైతులకు సౌకర్యాలను ప్రాధాన్యత క్రమంలో కల్పించాలి : మంత్రి తుమ్మల


2



# మోడీ దేశద్రోహ చర్యలు

### మహిళా రిజర్వేషన్ చట్టంలో మార్పుల పేరిట ఓబీసీల హక్కులను హరిస్తున్నారు

### డీలిమిటేషన్ ద్వారా అధికారాన్ని కేంద్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు

- ఈ ప్రక్రియ వల్ల దక్షిణ, ఈశాన్య, చిన్న రాష్ట్రాలకు తీవ్ర నష్టం
- 50 శాతం ఉన్న బీసీలకు ప్రాతినిధ్యం ఇవ్వకుండా కుట్ర
- పాత డేటా వద్దు.. 2026 కులగణన డేటాప్రకారం జరగాలి..
- బీసీలకు అన్యాయం జరగనివ్వం
- దక్షిణ, ఈశాన్య రాష్ట్రాలకు అన్యాయం జరిగితే సహించే ప్రసక్తే లేదు
- ఎప్‌స్టీన్ ఫైళ్ల గురించి మోడీ భయపడుతున్నారు
- 35లక్షల ఫైళ్లు యూఎస్‌లో ఉన్నాయి
- వాటి తాళంచెవి ట్రంప్ వద్ద ఉందని ఆందోళన పడుతున్నారు
- లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

**విశ్వంభర, నేషనల్ బ్యూరో :**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. మహిళా రిజర్వేషన్ చట్టంలో మార్పుల పేరిట ఓబీసీల హక్కులను హరిస్తూ వారి వాటాను చోరీ చేస్తున్నారని ఆరోపించారు. డిలిమిటేషన్ ద్వారా అధికారాన్ని కేంద్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ రెండు చర్యలూ దేశద్రోహ కార్యకలాపాలేనని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు గురువారం పార్లమెంటు ముందుకు రానున్న నేపథ్యంలో ప్రజలను ఉద్దేశించి రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఈ మేరకు వీడియోను ఎక్స్‌లో పోస్ట్ చేశారు. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో దక్షిణాది రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరగనివ్వబోమన్నారు.రాజ్యాంగంలో భాగమైన మహిళ బిల్లును 2023లో పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించినట్లు రాహుల్ తెలిపారు. ప్రభుత్వం ఇప్పుడు ప్రతిపాదించిన సవరణలు మహిళా రిజర్వేషన్లకు సంబంధమే లేదన్నారు. మహిళా రిజర్వేషన్ అమలు నిజంగా చేయాలనుకుంటే 2026 జనగణన ఆధారంగా ముందుకెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. అలా చేస్తే కాంగ్రెస్ పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. దేశంలో వెనుకబడిన వర్గాలు సుమారు 50 శాతం ఉన్నప్పటికీ వారికి తగిన ప్రాతినిధ్యం ఇవ్వకుండా ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆయన అన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ వల్ల దక్షిణ, ఈశాన్య, చిన్న రాష్ట్రాలకు తీవ్ర నష్టం కలుగుతుందని రాహుల్ గాంధీ హెచ్చరించారు. వారి ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

**చిన్న రాష్ట్రాలపై ప్రభావం..**

డీలిమిటేషన్‌తో కేంద్ర ప్రభుత్వం గెర్రీమాండరింగ్‌కు (నియోజకవర్గాల సరిహద్దులను మార్చి, తమ పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చేలా చేయడం) పాల్పడే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. నియోజకవర్గాలను తమకు అనుకూలంగా పునర్వ్యవస్థీకరించుకునే కుట్ర చేస్తోందని పేర్కొన్నారు. గెర్రీమాండరింగ్‌తో మళ్లీ అధికారం పొందేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు. 'జనాభా ప్రక్రియ కొనసాగుతూనే ఉంది కదా? పార్లమెంటులో మహిళా రిజర్వేషన్లను అమలు చేయడానికి మీరు ఓబీసీ గణాంకాలను ఎందుకు ఉపయోగించుకోలేరు?' అని గాంధీ ప్రశ్నించారు. కుల గణన డేటా వెలుగులోకి రావడంతో ప్రధాని మోడీతో పాటు ఆర్ఎస్ఎస్, బీజేపీ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు.

'ఎప్‌స్టీవ్ ఫైళ్ల గురించి మోడీ భయపడుతున్నారు' మహిళలకు అనుకూలమనే సందేశం దేశానికి ఇవ్వాలని మోడీ.. మిగతా2లో...

## దేశంలో నక్సలిజం అంతమైంది

- మావోయిస్టు ప్రభావిత జిల్లాలు లేవు
- కేంద్రం అధికారిక ప్రకటన
- సమాజంలో అన్యాయాలకు పరిష్కార మార్గాలు రాజ్యాంగంలో ఉన్నాయి
- హింస ద్వారా కాకుండా చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం లభిస్తుంది
- జనజీవన స్రవంతిలో కలిసిన వారికి ప్రయోజనాలను అందిస్తాం.. పునరావాసం కల్పిస్తాం
- నక్సలిజాన్ని సమర్థించే వారు ఈ విషయాన్ని తెలుసుకోవాలి: అమిత్ షా

2


## భూసేకరణపై నిరసన

- వికారాబాద్‌లో కవిత అరెస్టు
- ప్రభుత్వం పారిశ్రామికీకరణ ముసుగులో రైతుల పొట్ట కొడుతోంది
- భూసేకరణ ఆపకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తాం
- తక్షణమే భూసేకరణ నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలన్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత


2

## నేడు లోక్‌సభ ముందుకు డీలిమిటేషన్ బిల్లు

- ఈ బిల్లును సభ ముందుకు తీసుకురానున్న కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్
- లోక్‌సభ స్థానాలను గరిష్ఠంగా 850 వరకూ పెంచాలని బిల్లులో కేంద్రం ప్రతిపాదన
- ఇందులో రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే వారి సంఖ్య , కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 35 మంది
- ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 81ని సవరించాలని నిర్ణయం

9


## తెలంగాణలో కాంగ్రెస్ నేతలకు శుభవార్త

- నామినేటెడ్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్
- సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్ భేటీ
- తాజా రాజకీయ పరిణామాలపై చర్చ


2

## వడదెబ్బ బాధితులకు సత్వరమే చికిత్స అందించాలి

- ఎండల తీవ్రత పెరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలి
- తక్షణమే చికిత్స అందించేందుకు అన్ని ఆసుపత్రుల్లో ఇప్పటికే ఏర్పాట్లు చేశాం
- పెద్ద ఆసుపత్రులలో ప్రతి బ్లాక్‌లో, ప్రతి ఫ్లోర్‌లో డ్రింకింగ్ వాటర్ సౌకర్యం ఉండాలి
- రోగులకు, డాక్టర్లకు ఇబ్బంది కలగకుండా ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు చేయాలి
- ఐసీయూలలో ఏసీలు సక్రమంగా పనిచేసేలా చూడాలి
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

2


## కుల సర్వే నివేదిక విడుదలకు ప్రభుత్వం సిద్ధం

- ఈ సర్వే ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, శాస్త్రీయంగా ముగిసింది
- రాష్ట్రంలోని ప్రతి గడపకూ వెళ్లి వివరాలు సేకరించాం
- ఇప్పటివరకు 97.10 శాతం సమగ్ర సర్వే పూర్తయింది
- మిగిలిన స్వల్ప శాతాన్ని కూడా త్వరితగతిన క్రోడీకరిస్తున్నాం
- 'సెల్ఫ్ డిక్లరేషన్' పద్ధతిలో అత్యంత పకడ్బందీగా నమోదు చేశాం

2



## పర్యాటక ప్రదేశాలకు తెలంగాణ నిలయం

- విదేశీ పర్యాటకులను మరింత ఆకర్షించేలా అభివృద్ధి
- సందర్శకుల కోసం మౌలిక వసతులను కల్పిస్తున్నాం
- ఇందుకు అనుగుణంగా బడ్జెట్‌ను కేటాయిస్తున్నాం
- మంత్రి జూపల్లి కృష్ణారావు

2


## గ్లోబల్ హబ్‌గా తెలంగాణ ఎదుగుతోంది

- నైపుణ్యాధారిత కోర్సులను, వినూత్న సిలబస్‌ను ప్రవేశపెట్టాం
- విద్యార్థులకు అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి
- టీజీసీహెచ్‌ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డితో న్యూకాజిల్ యూనివర్సిటీ ప్రతినిధి బృందం భేటీ
- 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ', ఏఐ యూనివర్సిటీ, 'ఫ్యూచర్ సిటీ' వివరించిన చైర్మన్

2
